జవహర్‌నగర్ ప్రగతే లక్ష్యంగా ముందుకు

డ్రైనేజీ పనులు ప్రారంభించిన మేయర్ శాంతి, కార్పొరేటర్ జమాల్పూర్ నవీన్‌కుమార్

జవహర్‌నగర్, ఆగస్టు 12: జవహనగర్ ప్రగతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మేయర్ శాంతి అన్నారు. కార్పొరేషన్ పరిధి 25వ డివిజన్ కార్పొరేటర్ జమాల్పూర్ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ సాధారణ నిధులు రూ. 5లక్షలతో డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ శాంతి హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కార్పొరేట్లు లలితాయాదవ్, వేణు, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జ్యోతి, చంద్రకళ, సుభద్ర, సుమిత్ర, రాజు, శ్రీనివాస్, కృష్ణ, మల్లయ్య, పుల్లయ్య, వెంకటేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్

పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

ఉప్పల్, ఆగస్టు 12 : అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నామని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో రూ.65 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను సోమవారం కార్పొరేటర్ పరిశీలించారు. కాలనీవాసులు కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్, మేకల ముత్యంరెడ్డి, రమణారెడ్డి, భూపాల్‌రెడ్డి, విఠల్‌యాదవ్, టేకులపల్లి రాంచందర్, గణేష్, కట్ట బుచ్చన్న, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పొంగిన నాలా..సమస్యకు పరిష్కారం

వరదనీటి సమస్యను పరిశీలిస్తున్న డీసీ అంజనేయులు, ఈఈ నాగేందర్

ఉప్పల్, ఆగస్టు 12 : స్వరూప్‌నగర్ ప్రాంతంలోని మల్లికార్జున్ నాలా పొంగిపొర్లింది. ఫిర్యాదు మేరకు ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఉప్పల్ సర్కిల్ ఈఈ నాగేందర్ పర్యటించి, కాలనీలో వరదనీటి సమస్యలు పరిశీలించారు. వెంటనే మాన్‌సూన్ టీం సహకారంతో సమస్యను పరిష్కరించారు. కాలనీలోని వరదనీటి సమస్యను పరిష్కరించారు. ఈమేరకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి

మేడ్చల్, ఆగస్టు 12 : మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో రూ.18 లక్షలతో చేపట్టనున్నట సీసీ రోడ్డు పనులను మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహా రెడ్డి, వార్డు కౌన్సిలర్ తుడుం గణేశ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణంతో ప్రజల రవాణా ఇబ్బందులు తొలగించామన్నారు. పారిశుధ్యంలో కూడా ప్రథమ స్థానంలో నిలిపామన్నారు. అర్చన కాలనీలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నర్సింహారెడ్డి, అర్చన కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షులు బుచ్చిరాములు, ప్రధాన కార్యదర్శి సుధాకర్ చారి, కాలనీవాసులు పాల్గొన్నారు.

రాష్ట్రం నుంచి డ్రగ్స్‌ను తరిమికొట్టాలి

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రభుత్వం హోమియో కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న డాక్టర్లు

రామంతాపూర్,ఆగస్టు 12: డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు అందరు భాగస్వాములు కావాలని రామంతాపూర్ ప్రభుత్వ హోమియో పతి వైద్య కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ,నేషనల్ ఫర్ కౌన్సిల్ హోమియోపతి ఆదేశాలమేరకు కళాశాలలో డాక్టర్లు, వైద్య విద్యార్థులు డ్రగ్స్ రహిత దేశంగా మనందర కృషి చేస్తామని ఆది వారం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ప్రొఫెసర్లు శ్రీనివాసులు, సత్యవేణి,నోడల్ ఆఫీసర్ దాసరి డాక్టర్ పార్థసారది పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

16వ వార్డులో మొక్క నాటుతున్న కమిషనర్ వెంకటగోపాల్

శామీర్‌పేట, ఆగస్టు 12: మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని తూంకుంట మున్సిపాలిటీ కమిషనర్ వెంకటగోపాల్ అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ 16వ వార్డులోని హనుమాన్ ఆలయ పరిధిలో సోమవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎయిర్‌పోర్ట్ అధికారులు ఎస్‌కే.రెడ్డి, బీవీఎస్ బాబురావు, కౌన్సిలర్లు ఉమ శ్రీనివాస్, నర్సింగ్‌రావు, మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్, టీచర్ నర్సింహారెడ్డి, కళ్యాణి, హనుమంత్ యాత్ సభ్యుడు, సెయింట్ మేరీస్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ఉప్పల్, ఆగస్టు 12: మరో స్వాతంత్ర్య పోరాటానికి నేటి విద్యార్థులు సిద్ధం కావాలనీ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సత్యప్రసాద్ పిలుపు ఇచ్చారు. ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్ వద్ద ఏర్పాటు చేసిన జెండాను సత్యప్రసాద్ ఎగురవేశారు.

ఆశవర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి

అయోధ్యనగర్ పల్లె దవాఖానలో వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రఘునాథస్వామి

- అయోధ్యనగర్ పల్లె దవాఖానను సందర్శించిన ఎమ్మెల్యే
- నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచన

ఉప్పల్, ఆగస్టు 12: ఆరోగ్య సిబ్బంది,ఆశవర్కర్ల సమస్యల పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని అయోధ్యనగర్ కాలనీలో ఉన్న పల్లె దవాఖానను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రఘునాథస్వామితో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో చికిత్సకోసం వచ్చేవారికి దవాఖానలో లభిస్తున్న సేవలను ఎమ్మెల్యే, జిల్లా వైద్యాధికారి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దవాఖానకు వచ్చే రోగులు, ఇతర బాధితులకు అవసరమైన సేవలను అందించి మంచి వైద్యులుగా, సేవకులుగా గుర్తింపు పొందాలని సూచించారు. ఆశవర్కర్లను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డా.విజయరాణి, డా.రమాదేవి, ఏఎస్‌రావునగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్‌రెడ్డి, బేతాల బాలరాజు పాల్గొన్నారు.

క్రైస్తవుల సంక్షేమానికి కృషి

చర్లపల్లి: నియోజకవర్గ పరిధిలోని క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేయనున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలో చిన్న చర్లపల్లి నిరక్షణా ప్రార్థన మందిరంలో చర్లపల్లి ఫాస్టర్స్ ఫెలోషిప్ ఎనిమిదో వార్షిక వేడుకలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ చైర్మన్ దీపక్ జాన్, బిషప్ డాక్టర్ విల్సన్ సింగం, ఫాస్టర్ ఫెలోషిప్ ఫౌండర్ చైర్మన్ బీ.వీ.పాల్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పేద విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎంబీబీఎస్ సీట్ సంపాదించిన విద్యార్థులకు ఐదు సంవత్సరాల ఫీజు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అనంతరం చర్లపల్లి ఫాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేశ్ గౌడ్, సురేశ్, బాల్‌రాజు, నయిం, లోక్‌నాథ్, రవీందర్, వంశీ, ప్రభాకర్, విద్యాసాగర్, మాణిక్యాల్‌రావు, స్టీవెన్, సామ్యూల్, నాగేశ్వర్‌రావు, జయపాల్, చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

దోమల మోత..ప్రజల గోస

బండచెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క..తొలగించని అధికారులు

గుర్రపుడెక్క చెత్తాచెదారంతో బండ చెరువు

నేరేడ్‌మెట్, ఆగస్టు 12 : వినాయకనగర్ డివిజన్ పరిధిలోని బండచెరువులో గుర్రపు డెక్క పేరుకుపోయింది. దీంతో దోమలు విపరీతంగా వ్యాప్తి చెంది పరిసర కాలనీవాసులపై దండయాత్ర చేస్తున్నాయి. బండ చెరువులో గుర్రపుడెక్క పేరుకుపోయి దోమలకు స్థావరాలుగా మారాయి. ఆయా చెరువు పరిసర కాలనీ ప్రాంతాల వాసులు దోమల సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చీకటిపడితే చాలు ఇండ్లలోకి చేరి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. స్థానికులు అనారోగ్యాల పాలవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని గుర్రపుడెక్కను తొలగించి, దోమల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఈ- లైబ్రరీలను వినియోగించుకోవాలి

కార్యక్రమంలో పాల్గొన్న జెగేట్ అండ్ ఇన్ఫర్మాటిక్స్ ట్రైనింగ్ మేనేజర్ రతీష్ అయ్యర్, అధ్యాపకులు

మేడ్చల్, ఆగస్టు 12 : విద్యార్థులు ఈ –లైబ్రరీలను వినియోగించుకోవాలని జెగేట్ అండ్ ఇన్ఫర్మాటిక్స్ ట్రైనింగ్ మేనేజర్ రతీష్ అయ్యర్ సూచించారు. సోమవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ లైబ్రరీల్లో అంతులేని పరిజ్ఞానం నిక్షిప్తమై ఉందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ అత్యాధునిక వసతులతో కూడిన డిజిటల్ లైబ్రరీ కళాశాలలో అందుబాటులో ఉందని, వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి, గ్రంథ పాలకుడు రవిశంకర్ రెడ్డి, పీఆర్వో రవి సుధాకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన

బొల్లారం ప్రభుత్వ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

మల్కాజిగిరి, ఆగస్టు 12: ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి అత్యవసరంగా సీపీఆర్ చేయడం ద్వారా ప్రా ణాలను కాపాడవచ్చని జీవీకే ఈఎంఆర్ఐ ఆఫీసర్ జనషది అన్నా రు. సోమవారం బొల్లారంలోని ప్రభు త్వ స్కూల్ విద్యార్థులకు ప్రథమ చికిత్సపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంతో షం, విష్ణువర్ధన్ రెడ్డి, ట్రైనర్ అరుణ్‌కుమార్, దేవేందర్, పార్వతమ్మ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

ప్రజావాణిలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డీఆర్ఓ హరిప్రియ

బోడుప్పల్, ఆగస్టు12: ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేందుకు కృషిచేస్తున్నామని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు.సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కమిషనర్ రామలింగంతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజల నుంచి 11 దరఖాస్తులు అందాయని, అందులో ఇంజనీరింగ్ విభాగానికి చెందినవి 10కాగా, 1 ఫిర్యాదు రెవెన్యూ విభాగానికి చెందినవని, వీటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త ప్రవంతికిశోర్‌గౌడ్, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణిలో సీపీఐ మండల కార్యదర్శి ఫిర్యాదు చేశారు.

- **మేడ్చల్ కలెక్టరేట్:** ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి 73 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

- **ఉప్పల్:** ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో చిలుకానగర్‌లో డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు చేశారు. పార్కింగ్ వసతి లేక హోటల్స్ ఏర్పాటు చేసి, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నారని ఫిర్యాదులు చేశారు. అక్రమ నిర్మాణదారులకు టౌన్‌ప్లానింగ్ సిబ్బంది సహకరిస్తున్నారని, ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులుకు ఫిర్యాదు చేశారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని, ఉన్నతాధికారుల దృష్టికి సమస్యలు తీసుకువెళ్తామని చెప్పారు.
- **మల్కాజిగిరి:** ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరిస్తామని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజు అన్నారు. సోమవారం మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్‌లలో ప్రజావాణిలో సమస్యలపై స్థానికులు డీసీలకు పారిశుధ్యం, పార్కుల అభివృద్ధి, వీధి మార్కెట్లలో చెత్త తొలగింపు, స్ట్రీట్ లైట్లు, అక్రమ నిర్మాణాలపై, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ సెక్షన్‌లపై ఫిర్యాదు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ డీసీ శ్రీనివాస్ రెడ్డి, డీసీపీ శ్రీనివాస్ యాదవ్, ఈఈ లక్ష్మణ్, డీఈ మహేష్, ఏఈలు దీపక్,, రాజు, వెంకటేష్, మల్లికార్జున్, కార్పొరేటర్లు శ్రవణ్, శాంతిశ్రీనివాస్ రెడ్డి, మల్లేష్‌గౌడ్, శరన్‌గిరి, హనుమంతు, నర్సింగ రావు, రాజిరెడ్డి, సుబ్బారావు, రాజేందర్‌రావు దితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో అధికారులతో సమీక్షిస్తున్న డీసీ రాజు

నూతన నియామకం

సుమన్‌రావును ఘనంగా సన్మానించిన కార్పొరేటర్ చేతన

రామంతాపూర్,ఆగస్టు 12 : ఎస్ఎం ఆర్ స్కై సిటీ అపార్టుమెంట్ నూతన అధ్యక్షులుగాఎన్ .సుమన్‌రావు ప్రత్యక్షంగా జరిగిన ఎన్నికలలో విజయం సాధించారు.117 ఓట్లకు గాను సుమన్‌రావు 115 ఓట్లు వచ్చాయి. ఈ సందర్భంగా సోమవారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన, రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి సుమన్‌రావును శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సుమన్‌రావు మాట్లాడుతూ అపార్టుమెంట్ లో న్న వారు తమ పై గురుతర మైన బాధ్యతను పెట్టారని, ఆపార్టుమెంట్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు పౌష్టికాహారం పంపిణీ

శామీర్‌పేట, ఆగస్టు 12: హెచ్‌బీఎల్ సంస్థ సహకారంతో సంస్థ సీఎస్ఆర్ మేనేజర్ అనూష సుర్వానేని, కో ఆర్డినేటర్ విజయలక్ష్మీ శామీర్‌పేట మండలంలోని బాబాగూడ, ఉద్దెమ్మరిలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం సపర్ట్ సర్వీసెస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్‌బీఎల్ సంస్థ సీఎస్ఆర్ క్రింద సపోర్ట్ సర్వీసెస్‌లో భాగంగా ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అరటిపండ్లు, చిక్కితో పాటు రెండు జతల యూనిఫరం అందజేశారు. ప్రెషర్ కుక్కర్, కేంద్రానికి కావాల్సిన వంట సామగ్రిని అందజేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సంస్థ మేనేజర్ శ్రీధర్, మాజీ ఉపసర్పంచ్ భాస్కర్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

శామీర్‌పేట, ఆగస్టు 12: విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని అప్పుడే జీవితంలో ఉన్నత స్థాయిని అధిరోహించవచ్చునని సీఐ శ్రీనాథ్ అన్నారు. శామీర్‌పేటలోని ఇన్సిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్(ఐపీఈ) క్యాంపస్‌లో సోమవారం యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కల్పించారు. ర్యాగింగ్‌కు ఎవ్వరు పాల్పడిన కళాశాలలో ర్యాగింగ్ కమిటీకి, కళాశాల యాజమాన్యం దృష్టికి లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐపీఈ కళాశాల డైరెక్టర్ శ్రీనివాసమూర్తి, డీన్ శ్రీకాంత్, ప్రొఫెసర్ జార్‌కుమార్, ప్రొపెసర్లు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మహాన్యాస రుద్రాభిషేకం

కీసర,ఆగస్టు 12: కీసరగుట్టలో స్వామివారికి సోమవారం గర్భాలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని వేదపండితులు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారి సుధాకర్‌రెడ్డిలు భక్తులు ,తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్టలో స్వామివారి పల్లకీసేవలో పాల్గొన్న భక్తులు

కరాటేలో మేడ్చల్ విద్యార్థుల ప్రతిభ

పతకాలు సాధించిన విద్యార్థులు

మేడ్చల్, ఆగస్టు 12 : అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మేడ్చల్ విద్యార్థులు ప్రతిభ చూపి, పతకాలను సాధించారు.గచ్చిబౌలిలో ఆదివారం జరిగిన పోటీల్లో యూనివర్సల్ 369కు చెందిన విద్యార్థులు 47 మంది పాల్గొన్నారు. వారిలో 36 మంది బంగా రు పతకాలు సాధించగా, ముగ్గురు కాంస్య, ముగ్గురు రజత పతకాలను సాధించారు. 14 ఏండ్లలోపు విభాగంలో ఓపెన్ కుమ్మిటేలో వీరభద్రకు గ్రాండ్ ఛాంపియన్ షిప్ లభించింది. ప్రతిభ చూపిన విద్యార్థులకు దక్షిణ ఆసియా పోటీలకు తీసుకెళ్లనున్నట్లు యూనివర్సల్ 369 వ్యవస్థాపకుడు సాయికుమార్ తెలిపారు.

సర్కారు భూముల రక్షణే ధ్యేయం

అకమ కట్టడాలను జేసీబీతో కూల్చివేస్తున్న దృశ్యం

జవహర్‌నగర్, ఆగస్టు 12: సర్కారు భూముల రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నామని కాప్రా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను సోమవారం తహసీల్దార్ సుచరిత ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బందితో కలిసి కూల్చివేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది కాశీరాం, రవి తదితరులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్‌లో హిందువుల పరిస్థితి దారుణం

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మరణకాండకు నిరసనగా నాగారంలో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నేతలు

మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 12: బంగ్లాదేశ్‌లో హిందువుల పరిస్థితి దారుణంగా ఉందనిముున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మరణకాండకు నిరసనగా సోమవారం నాగారం మున్సిపాలిటీలో శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు శ్యాంసుందర్, సురేష్, కిశోర్, శ్రీనివాస్ గౌడ్, నరేష్, రాహుల్‌రెడ్డి, పాల్గొన్నారు.

దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 12: కాలనీలు, బస్తీల్లో దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం కూకట్‌పల్లి డివిజన్‌లోని అస్ బెస్టాస్ కాలనీలో ప్రజా సమస్యలపై అధికారులతో కలిసి కార్పొరేటర్ పాదయాత్ర చేశారు కాలనీలో రోడ్లను బాగుచేయాలని, చెత్తచెదారాన్ని తొలగించి పరిశుభ్రంగా మార్చాలని స్థానికులు ఫిర్యాదు చేశారు.

వివిధ డిగ్రీ కోర్సుల పరీక్ష ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 12: ఓయూ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేయనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ, బీఏ, బీకాం, బీబీఏ కోర్సుల రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలతో వన్‌టైం చాన్స్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

కామర్స్ విభాగం హెడ్‌గా ప్రొ.గంగాధర్

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 12: ఓయూ కామర్స్ విభాగం హెడ్‌గా ప్రొఫెసర్ ఎం.గంగాధర్ నియమితులయ్యారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. విభాగం ప్రారంభమైనప్పటి నుంచి ఎనిమిది దశాబ్దాల్లో తొలిసారి ఎస్టీ (ఎరుకల) సామాజికవర్గానికి చెందిన వ్యక్తి హెడ్‌గా బాధ్యతలు స్వీకరించడం విశేషం. కార్యక్రమంలో మాజీ హెడ్ ప్రొఫెసర్ చెన్నప్ప, బీవోఎస్ చైర్మన్ ప్రొఫెసర్ కృష్ణచైతన్య, ప్రొఫెసర్లు ఐ.శేఖర్, నరేశ్‌రెడ్డి, ప్యాట్రిక్, సీవీ రంజని, కవితాదేవి, డాక్టర్ కొర్రెముల శ్రీనివాస్. డాక్టర్ బి.సంధ్య, డాక్టర్ ఎం.శ్రీనివాస్ తదితరులు ప్రొఫెసర్ గంగాధర్‌ను అభినందించారు.

ఆర్టీసీ స్థలాన్ని ఉపయోగించుకునేలా

అనుమతించండి

మంత్రి పొన్నంకు సమస్యను వివరిస్తున్న బోడుప్పల్ మేయర్ అజయ్‌యాదవ్.

బోడుప్పల్, ఆగస్టు12: బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి హిమగిరి కాలనీలో అపరిష్కృతంగా నెలకొన్న హిమగిరి కాలనీ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని సోమవారం బోడుప్పల్ మేయర్ అజయ్‌యాదవ్ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. చెంగిచర్ల ఆర్టీసీ డిపోకు ఆనుకుని ఉన్న హిమగిరి కాలనీ డ్రైనేజీ దిగువకు వెళ్లాలంటే ఆర్టీసీ డిపో స్థలాన్ని ఉపయోగించుకునేందుకు కార్పొరేషన్‌కు అనుమతి ఇవ్వాల్సిందిగా మంత్రి పొన్నం కోరినట్లు మేయర్ అజయ్‌యాదవ్ తెలిపారు. ఇందుకు సానుకూలంగా మంత్రి సానుకూలంగా స్పందించారని వారం రోజుల్లో సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

శామీర్‌పేట, ఆగస్టు 12: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం..తూంకుంట మున్సిపాలిటీ పోతాయిపల్లికి చెందిన జమ్ముల కేశవులు(54) పోతాయిపల్లి చౌరస్తా వద్ద రోడ్డు దాటుతుండగా బైక్‌పై వస్తున్న కేశవులును ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో తలకు, ఎడమ కాలికి తీవ్రగాయాలు కావడంతో 108లో గాంధీకి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్ల